# యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి

## -సీపీ డా. ఎం. రమేష్, డీసీపీ జే. రంజన్ రతన్ కుమార్ సూచన




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

గురువారం 16 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి...

# అభివృద్ధికి మద్దతు ఇవ్వాలి

మేడిపల్లి(ప్రజా జ్యోతి) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్ తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.



## ఇందిరమ్మ ఇంటితో

# పేదల కళ్లల్లో ఆనందం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- దుద్దాగు గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే



చేవెళ్ల, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలంలోని దుద్దాగు గ్రామంలో నూతనంగా నిర్మించిన గూడెం చంద్రకళ ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్న శేఖర్ తో కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే సొంత ఇల్లు అత్యవసరమని పేర్కొన్న ఆయన, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని

## బోయిన్‌పల్లి చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్ పల్లి, ఏప్రిల్ 15. (ప్రజా జ్యోతి) : వేసవి కాలంలో ప్రయాణీకులు, బాటసారులకు చల్లని తాగునీరు అందించేందుకు బోయిన్‌పల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముప్పిడి మధుకర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి.!

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి
- మజ్జిగ కొబ్బరినీరు నిమ్మరసం వంటి ద్రావణాలు తీసుకోవాలి
- అవసరమైతే తప్ప బయటికి రావద్దు.!

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో

# 'ఆరైవ్ ఆలైవ్' అవగాహన

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనను తప్పకుండా పాటించాలి

తొందరపాటు, అతివేగం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి

ప్రాణం ఎంతో విలువైంది దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత

కూకట్ పల్లి అదనపు డీసీపీ సుదర్శన్



# అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగితే వెంటనే 101 నెంబరుకు సమాచారం ఇవ్వాలి**

**-రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ సీఐ చంద్రనాయక్**

**-అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శంషాబాద్ బస్టాండ్ లో అవగాహన కల్పించిన ఫైర్ అధికారులు**




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ సీఐ చంద్రనాయక్ అన్నారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ అగ్ని మాపక వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ బస్టాండ్ లో రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ సిఐ చంద్ర నాయక్, అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటిలోని వస్తువులను అల్మారా లో సక్రమంగా ఉంచుకోవాలని ఇంటి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, టైర్లు, టపాకాయలు ఇతర మండే పదార్థాలు ఏవి అందుబాటులో ఉంచవద్దన్నారు. కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా అజాగ్రత్తగా పారవేరాదన్నారు. వేసవికాలం కావడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ పరికరాలకు నిప్పు అంటుకుంటే నీళ్లతో ఆర్పవద్దని దీనివల్ల కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయం కలగవచ్చు అన్నారు వెంటనే కరెంటు ఆఫ్ చేసి పొడి ఇసుకతో లేదా కార్బన్డయాక్సైడ్ తో మంటలను ఆర్పాల్ అన్నారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే 101 నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**----సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్**

**-8వ రోజుకు చేరిన విద్యుత్ అర్టిసన్ ఉద్యోగుల సమ్మె**

**-కోకాపేటలో విద్యుత్ అర్టిసన్ ఉద్యోగుల మౌన దీక్ష**

**- విద్యుత్ అర్టిసన్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు పలికిన సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జూడాల రుద్రకుమార్**




రాజేంద్రనగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జూడాల రుద్ర కుమార్ డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులు విధులను బహిష్కరించి ఆందోళన బాట పట్టిన సమ్మె ఎనిమిదవ రోజుకు చేరింది బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కోకాపేటలో విద్యుత్ ఉద్యోగులు అందరూ నూటికి నల్ల బట్టలు కట్టుకొని మౌన దీక్ష చేపట్టారు ఈ సమ్మెకు మద్దతుగా గండిపేట జిహెచ్ఎంసి వర్కర్స్ యూనియన్ నార్సింగి అధ్యక్షులు సిఐటియు కన్వీనర్ మైపాల్ యాదవ్ అధ్యక్షతన సిబ్బందికి సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రుద్రకుమార్ పూర్తి మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఆర్టిజన్స్ ఉద్యోగుల నిజమైన సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సన్నీ న్యాయమైనది తమకు సమాన పనికి సమాన వేతనం కావాలంటూ ఆందోళన బాట పట్టారు. ఇప్పటికే 8 రోజులు అవుతున్న యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలవకుండా కాలయాపన చేస్తూ మరొకవైపు భయభ్రాంతులకు గురి చేస్తు ఇతర కార్మికులతో పనులు చేయిస్తామని బెదిరిస్తూ నిర్బంధానికి గురిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో దిగారని వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థ యాజమాన్యం మొండివైఖరి మరి ప్రభుత్వం మొండి వైఖరి వల్లనే తాము ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పిఎస్ రేటు కార్మికులకు 2026 వేతన సవరణ అమలు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి. జిహెచ్ఎంసి యూనియన్ కార్యదర్శి జనార్దన్ రెడ్డి,జనార్ధన్,అరుణ్,ఆర్టిజన్ల కార్మికులు సిఐటియు ఆర్టిజన్ వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సింగ్ రావు, నాయకులు మనోజ్,రమేష్ ఇమ్రాన్,మమత,రమ్య, జనార్ధన్,ఈశ్వర్,రాము,రాజు, యాదయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ బాబా నగర్ హనుమాన్ నగర్ బార్డర్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలి

**- మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కు వినతి పత్రం ఇచ్చిన కాలనీల వాసులు**



**ఉప్పల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** 2బాబా నగర్ హనుమాన్ నగర్ బార్డర్లలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల కోసం బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది హనుమాన్ నగర్ నుండి బాబా నగర్ ఐస్ ఫ్యాక్టరీ చౌరస్తా వరకు భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం జరిగింది ఐస్ ఫ్యాక్టరీ పక్క వీధి న్యాడిల్స్ వీదులలో డ్రైనేజీ పనులకు నిధులు మంజూరైన కూడా ఇంకా పనులు ప్రారంభించలేదని మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది తొందరగా డ్రైనేజీలు పూర్తి చేసి సిమెంటు రోడ్డు వేయాలని కోరడం జరిగింది వెంటనే జలమండలి అధికారులతో మాట్లాడిన మాజీ కార్పొరేటర్ పైపులు స్టాక్ లేని కారణంగా లేట్ అవుతుందని అధికారులు చెప్పడంతో తక్షణమే పైపులు తెప్పించి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించడం జరిగింది సిమెంటు రోడ్లు కూడా తొందర్లోనే వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సుజాత రవి సురేష్ గోపి మనోజ్ సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వరి సేకరణ కార్యకలాపాలు సజావుగా సాగాలి.!

**-జిల్లా అదన కలెక్టర్ చంద్రారెడ్డి...**

**ఇబ్రహీంపట్నం 15 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రా రెడ్డి జిల్లా సివిల్ సప్లయ్ అధికారి, డిఎంసిఎస్ మరియు మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులందరితో సమావేశం నిర్వహించి, మిల్లర్లకు ఈ క్రింది సూచనలు జారీ చేశారు. రాబోయే రబీ 2025–26 వరి ధాన్యం నిల్వకు స్థలం కల్పించేందుకు, సిఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలి. విసి ఒఎండి ఇచ్చిన సవరించిన ఒప్పందం ప్రకారం, రబీ 2025–26 వరి ధాన్యం కస్టమ్ మిల్లింగ్ కార్యకలాపాల కోసం డిస్ట్రిక్ట్ మేనేజర్‌తో ఒప్పందం కుదుర్చుకోవాలి. గత సీజన్లలో తిరిగి ఇవ్వాల్సిన, ఉపయోగపడే పాత గోనె సంచులను గరిష్ట సంఖ్యలో డిఎం సిఎస్‌సికి ఎలాంటి ఆలస్యం లేకుండా తిరిగి ఇవ్వాలి. వరి సేకరణ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు, సివిల్ సప్లైస్ కమిషనర్ జారీ చేసిన వరి సేకరణ సూచనలను సకాలంలో పాటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పలుగుట్ట--తోల్కట్ట రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి

**- మంత్రి సీతక్కకు నేతల వినతి.. సానుకూల స్పందన**



**చేవెళ్ల, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** పలుగుట్ట నుంచి తోల్కట్ట వరకు బిటి రోడ్డు నిర్మాణానికి రూ. 5. 5 కోట్లు మంజూరు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంత్రిని కలిశారు. వినతిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ, రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా అధికారులను ఆదేశిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మల్గారి వాసుదేవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి నరసింహ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, పీసరి గోపాల్ రెడ్డి, మల్గారి రవీందర్ రెడ్డి, సంగం మల్లారెడ్డి, మల్గారి కృష్ణారెడ్డి, పులగుర్ల హేమంత్ రెడ్డి, గుర్రాల జంగారెడ్డి, బుల్కాపురం మల్లారెడ్డి, పోలీస్ శివకుమార్ రెడ్డి, పోలీస్ సుధాకర్ రెడ్డి, మల్గారి దామోదర్ రెడ్డి, మల్గారి శ్రీనివాస్ రెడ్డి, గౌండ్ల మల్లయ్య గౌడ్, రాళ్లగూడెం పోచిరెడ్డి, రాళ్లగూడెం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎండలు మండుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలి

**- మజ్జిగ కొబ్బరినీరు నిమ్మరసం ఓ ఆర్ ఎస్ వంటి ద్రావణాలు తీసుకోవాలి**

**- బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ఉపయోగించాలి**

**-రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** ప్రస్తుతం రాష్ట్రంలో ఉష్ణోగ్రతల అధికంగా నమోదు అవుతున్న నేపథ్యంలో తీవ్ర వేడి ఎండలు ప్రభావం పెరుగుతుంది ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. లలితా దేవి తెలిపారు. మజ్జిగ కొబ్బరినీరు నిమ్మరసం ఓ ఆర్ ఎస్ వంటి ద్రావణాలు తీసుకోవాలి. మధ్యాహ్నము 12 గంటల నుండి మూడు గంటల వరకు ఎండలో బయటకు వెళ్లకుండా ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు టోపీ తలపాగా సన్ గ్లాసెస్ ఉపయోగించాలి. లేత రంగు ,సడలైన పత్తి దుస్తులు ధరించాలి. పిల్లలు ,వృద్దులు ,గర్భిణీలు, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. పరిశుభ్రమైన మరియు తాజా ఆహారం తీసుకోవాలి.

**చేయకూడనివి--**

ఎండలో ఎక్కువసేపు తిరగకూడదు. కఠినమైన శారీరక శ్రమ చేయకూడదు. మద్యపానము కార్బోనేటెడ్ పానీయాలు అధికంగా టీ మరియు కాఫీ తీసుకోవద్దు. నూనె పదార్థాలు మరియు మసాలా ఆహారం తగ్గించాలి.

**హీట్ స్ట్రోక్ లక్షణాలు:**

అధిక జరం ,తలనొప్పి ,తల తిరగడం ,వికారం ,వాంతులు ,చర్మం ఎర్రగా మరియు పొడిగా మారడం ,తీవ్రమైన అలసట ,గందరగోళం ,లేదా స్పృహ కోల్పోవడం వేగంగా గుండె కొట్టుకోవడం.

**అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు**

బాధితుడిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించాలి శరీరాన్ని చల్లటి నీటితో తడపాలి .పరిస్థితి విషమిస్తే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి. అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేయాలి. ప్రజలందరూ పై సూచనలను పాటించి తీవ్ర వేడి ఎండల ప్రభావం నుంచి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. లలితాదేవి కోరారు.



## రోడ్డు భద్రతలపై విద్యార్థులకు అవగాహన



**తలకొండపల్లి ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి);** సురక్షితమైన మరియు సమాచారవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు,ప్రతి విద్యార్థి తమ వంతు పాత్ర పోషించాలని తలకొండపల్లి ఎస్ఐ కే. శేఖర్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని తలకొండపల్లి పోలీసు శాఖ అధ్వర్యంలో నిర్వహించారు. తలకొండపల్లి ఎస్ఐ కే. శేఖర్ విద్యార్థులకు రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడటంలో గోల్డెన్ అవర్ అత్యంత కీలకమైనదని సూచించారు. ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం,మద్యం సేవించి డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్,అతివేగం ప్రమాదకరమని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు కూడా రోడ్డు నియమాలు పాటించేలా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది నిరంజన్,కురుమయ్య, జాషువా గ్రామ పెద్దలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**తలకొండపల్లి ఏప్రిల్15 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ అధ్వర్యంలో హైదరబాద్ కామినేని ఆసుపత్రి సౌజన్యంతో బుధవారం గ్రామంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఎర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలు ఉచిత వైద్య శిభిరానికి హాజరై ఫలు సమస్యలను డాక్టర్లుకు వివరించారు. ఉచిత వైద్య శిభిరంలో బిపి,షుగర్ తదితర వ్యాదులకు చికిత్స అందించి వారికి ఉచితంగా మందులను సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనితవిజయ్,సెక్రెటరీ వజీద్,కొండమోని రాజశేఖర్,దుబ్బ మల్లేష్,మొకురాల అశోక్ గౌడ్,జోల మంజుల,కోల శ్రీను,ఆసియా బేగం,ఎంగి వెంకటమ్మ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమజాసేవలో, చదువులోను రాణిస్తున్న హంసిక దేవా



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** :లోధా మెరిడియన్‌లో నివసిస్తున్న విద్యార్థిని హంసిక దేవా ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 530కి 527 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించింది. మొత్తం ఇంటర్మీడియట్‌లో 1000కి గాను 989 మార్కులతో రాష్ట్రంలో 9వ ర్యాంకు సాధించింది. కాలేజీ యాజమాన్యం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని ఇంట్లో నుంచే చదువుకుంటూ, పాఠ్యేతర కార్యకలాపాలపై సమాన దృష్టి పెట్టింది. మెడిటేషన్‌పై పుస్తకం రాసి ప్రచురించడం, బ్లూ క్రాస్ వంటి సంస్థలతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, ఆసుపత్రుల్లో కాన్సర్ రోగులకు సేవ చేయడం, మెడిటేషన్ తరగతులు నిర్వహించడం, అనాథాశ్రమంలోని పిల్లలకు సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటుంది. అలాగే, తన సొంతంగా అసెంట్ ఏవోఐ సర్కిల్ సంస్థను స్థాపించి, ఏం యూ ఎన్ ల్ బిజినెస్ నెట్‌వర్కింగ్ కార్యక్రమలల్లో చురుకుగా పాల్గొంటుంది. ఈ విధంగా చదువుతో పాటు ఇతర కార్యకలాపాలను సమతుల్యం చేస్తూ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని కాలేజీ యాజమాన్యం అభినందనలు తెలిపింది. భవిష్యత్తులో టాప్ యూనివర్సిటీలో బీబీఏ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న హంసిక దేవాకు కుటుంబ సభ్యులు పూర్తి సహకారాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అత్యాధునిక అంతరిక్షప్రయోగశాల ప్రారంభం





**ఉప్పల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** బుధవారం లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంతరిక్ష ప్రయోగశాల ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్ జి. శ్రీనివాసరావు సి.సి.ఎం.బి సైంటిస్ట్ డాక్టర్ సచిన్ సింగ్ పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ అంతరిక్ష ప్రయోగశాలను ప్రారంభిస్తున్నట్లుగా పేర్కొన్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ స్ఫూర్తితో నూతన విద్యా విధానం ఎన్. ఇ.పి 2020 లో భాగంగా ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు ఈ ప్రయోగశాలలో అత్యాధునిక టెలిస్కోపులు, రాకెట్ నమూనాలు శాటిలైట్ నమూనాలు సౌర కుటుంబం వంటి అనేక విజ్ఞాన శాస్త్ర నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా పొందుపరచడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజుల్లో అంతరిక్ష విజ్ఞానం ఎంతో కీలకమని విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఈ అంతరిక్షప్రయోగశాల ఒక గొప్ప వేదిక అవుతుందని ఆకాశమే హద్దుగా విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టాలి అని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి భారీగా చేరికలు

### - ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**ఉప్పల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** మేడ్చల్ నియోజకవర్గం పిర్జాదిగూడ శ్రీ పళని కన్వెన్షన్ లో బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా, పీర్జాదిగూడలో పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి మున్సిపల్ కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీ చేరికల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలసి పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతు రాజధాని హైదరాబాద్‌ని కుప్పకూల్చింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో హైదరాబాద్‌ని దెబ్బ కొట్టింది. కేవలం ఇక్కడి ప్రజలు ఓట్లు వేయలేదన్న ఏకైక కక్షతో కోపంతో హైదరాబాద్‌కి ఈ దుస్థితి రేవంత్ రెడ్డి తీసుకువచ్చాడు ఉన్న నగరాన్ని వదిలిపెట్టి తన రియల్ ఎస్టేట్ కోసం ఫోర్త్ సిటీని, ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి ప్రమోట్ చేస్తున్నాడు ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ లో పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి మున్సిపల్ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరికల సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర రాజధానిలో కనీసం దోమల నివారణ కూడా చేయలేనంత దుర్మార్గమైన పరిపాలనా వైఫల్యం నెలకొన్న ఉన్నదని నగరంలో 10 సంవత్సరాల క్రితం ఎప్పుడూ లేనటువంటి కరెంట్ కోతలు, మంచినీటి ఇబ్బందులు, పారిశుధ్య సమస్యలు అన్ని తిరిగి రాష్ట్ర రాజధానిలో దర్శనమిస్తున్నాయని, నగర ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని కేటీఆర్ అన్నారు పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ మార్గదర్శకత్వంలో హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి మెట్రో నగరంగా తీర్చిదిద్దాశీ అని అన్నారు కరెంట్ కోతలు లేకుండా తాగునీరు, పారిశుధ్యం నుంచి మొదలుకొని ప్రజా రవాణా వరకు అన్ని రంగాల్లో నగరాన్ని ముందుకు తీసుకుపోయామని కేటీఆర్ గుర్తు చేశారు. అందుకే ప్రజలు రెండు సార్లు రాష్ట్ర రాజధానిలో మేయర్ పీఠాన్ని మా పార్టీకి కట్టబెట్టారన్నారు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ నగరంలో సొంతంగా మేయర్ పీఠం పైన గులాబీ జెండాను ఎగుర వేశామని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తన అరాచకాలతో, అవినీతితో పట్టణాన్ని పూర్తిగా పండబెట్టిందని తెలంగాణ ఆర్థిక ఇంజన్‌ను కూలగొట్టి, నగరంలో రియల్ ఎస్టేట్‌ను, నగర ఆర్థిక వ్యవస్థను, వ్యాపార అవకాశాలు అన్నింటినీ కుప్పకూల్చిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలి

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**మేడిపల్లి(ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్ తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...**

దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు. హైదరాబాద్‌లో భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రం–రాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మైనారిటి అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ నాయకులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భాషిత జూనియర్ కాలేజీ అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

.. ఎన్ ఎస్ యు ఐ డిమాండ్
భాషిత జూనియర్ కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని తక్షణమే రద్దు చేయాలి
ఒకే కోడ్ కింద మూడు వేర్వేరు క్యాంపస్లను నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు...?
విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న వారిని సహించేది లేదు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి బుధవారం అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పించారు. ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న బసిష్ట కాలేజీపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భాషిత జూనియర్ కాలేజీ (కోడ్: 59219) యాజమాన్యం ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు, రెండు రిమైండర్లు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యం, అనుమానాస్పద వ్యవహారం అని ఎన్ ఎస్ యు ఐ ఆరోపించింది.




**ఎన్ ఎస్ యు ఐ బయట పెట్టిన కీలక అక్రమాలు**

ఒకే కోడ్ (59219) కింద మూడు వేర్వేరు క్యాంపస్‌లను అక్రమంగా నిర్వహించడం. అనుమతులు లేని, భద్రతా ప్రమాణాలు లేని భవనంలో కాలేజీ నిర్వహణ, భవనంలోని 5వ అంతస్తును వి పి ఓ ఆర్ ఇన్స్టిట్యూట్‌కు అద్దెకు ఇచ్చి వాణిజ్యంగా వినియోగించడం, ఇది బోర్డు నియమాలకు విరుద్ధం, విద్యా వ్యవస్థను ఆర్థిక లాభాల కోసం దుర్వినియోగం చేయడం అంటే విషయాలను బయటపెట్టారు. అనంతరం ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ ఇది సాధారణ తప్పు కాదని, ఇది విద్యా వ్యవస్థను దుర్వినియోగం చేసే ఒక సుస్థిర అక్రమమని, అధికారులు మౌనం పాటించడం పట్ల తీవ్ర అనుమానాస్పదం వ్యక్తం అవుతుందని అన్నారు. భాషిత జూనియర్ కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని తక్షణమే రద్దు చేయాలిఅని, కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే కోడ్ కింద బహుళ క్యాంపస్‌ల నిర్వహణపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని అన్నారు. అక్రమ అద్దె, ఆర్థిక లావాదేవీలపై పూర్తి విచారణ జరపాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. సంబంధిత అధికారులపై ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడుతుందని, బాధ్యులైన అధికారులను బహిర్గతం చేస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఎన్ ఎస్ యు ఐ స్పష్టం చేసింది.

# ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-తడి చెత్తను పొడి చెత్తను వేరు వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలి**
**-ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్, పీజేఆర్ నగర్, గురుగోవింద్ సింగ్ నగర్ కాలనీలలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ లోని పాత వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్త, మట్టిని తొలగించడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాదయాత్ర సమయంలో చెప్పినట్లు ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్తను తొలగించడం జరుగుతుందని అన్నారు. దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్తను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండుగౌడ్, మల్లేష్, ఖలీమ్, నాగరాజు, సాయి, నరేష్, అక్బర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్, వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో అంబేద్కర్ విగ్రహం... బాబాసాహెబ్ ఆశయాలకు ప్రతీకగా ఘనంగా జయంతి వేడుకలు

**-తెలంగాణ రాష్ట్ర దళిత సంఘ వ్యవస్థాపకులు ఆదిమూల రాము**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బాలానగర్ ప్రాంతంలో అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే విధంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దళిత సోదరుల ఐక్యత, స్వాభిమానం, సామాజిక న్యాయం పట్ల కట్టుబాటును చాటేలా ఈ వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆదిముళ్ల రాము అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలో, బాలానగర్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు తీసుకున్న చొరవ విశేషంగా ప్రశంసలు అందుకుంది. ఈ విగ్రహ ప్రతిష్టాపనకు కూకట్ పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు సహకారం అందించగా, విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్ ఆర్థిక సహాయంతో ఈ కార్యం విజయవంతమైంది. దళిత సమాజం అత్యంత గొప్ప పండుగగా భావించే అంబేద్కర్ జయంతి వేడుకలను మరింత వైభవంగా నిర్వహించాలనే సంకల్పంతోనే ఈ విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు ఆదిముళ్ల రాము పేర్కొన్నారు. ఈ విగ్రహం ద్వారా బాబాసాహెబ్ ఆశయాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని, సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జయంతి కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు, విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, విగ్రహ వ్యవస్థాపకుడు ఆదిముళ్లరాము, సుంకే దీప్తి, సుంకే రమణ్ కుమార్, మేడి అశోక్, గిడిమెట్ల రమేష్, అమర్నాథ్, నల్ల విల్సన్, కలమూరి శ్రీనివాస్ రావు, చింతా నర్సింగ్, సూర్య



నారాయణ, మహంకాళి శంకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బాబాసాహెబ్ చూపిన మార్గం, ఆయన సాధించిన విజయాలు, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సమాన హక్కులు, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. బాలానగర్ ప్రాంతంలో ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి కొత్త దిశగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# వైభవపేతంగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శోభాయాత్ర

**-జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరుడు రాజు ఆధ్వర్యంలో ఎల్లమ్మబండలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించారు. ఇట్టి శోభాయాత్రకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి జండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి రాజ్యాంగ సవరణలను విశ్లేషించి మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి భారతదేశ యువతకు ఆదర్శంగా ఉన్నారని, ఆయన ఆశయాలను కొనసాగించే దిశగా యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎల్లమ్మ బండ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# స్వర్గీయ శ్రీమతి యాష్కి అనసూయ రెండవ వర్ధంతి

**ఎంవైసీ అధ్యక్షులు కుంచ సాయి కిరణ్ గౌడ్**

ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:
వనస్థలిపురంలోని ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ లో మధు యాష్కీ కి తల్లి గారైన స్వర్గీయ అనసూయ యాష్కి గారి రెండవ వర్ధంతి సందర్భంగా వనస్థలిపురంలోని ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఘనంగా నిర్వహించినారు మధుయాష్కీ గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమములు పాలు పండ్లు వృద్ధులకు అందజేశారు వారి అభిమానులు చిత్రపటానికి పూలమాలవేసి వారికి శాంతి చేకూరాలని నివాళులు అర్పిస్తారు ఈ కార్యక్రమంలో మధు యాష్కీగౌడ్ సేవాసమితి అధ్యక్షులు కుంచ సాయికిరణ్ గౌడ్ పాల్గొన్నారు



## టి యు ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శిగా గోగికార్ కిషోర్ లాల్ నియామకం



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎల్బీనగర్ శివపురి కాలనీకి చెందిన గోగికార్ కిషోర్ లాల్ నియమితులైనారు. టి యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు జోర్కరామ్ ముదిరాజ్ జిల్లా ప్రచార కార్యదర్శిగా పదవిని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎల్బీనగర్ లోని కార్యాలయంలో టి యు ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనిగే విష్ణువర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉద్యమకారుల సమస్యలపై పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలని ఈ సందర్భంగా జనిగే విష్ణువర్ధన్ సూచించారు. నియామక పత్రం అందుకున్న కిషోర్ లాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సమస్యలపై రాష్ట్ర కమిటీ చేపడుతున్న ప్రతి సమావేశంలో చురుకుగా పాల్గొని తన వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తానని పేర్కొన్నారు. నిత్యం ఉద్యమకారులతో మమేకమై సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్, ఉపాధ్యక్షులు కాంతం యాదిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు జానకి రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉపేందర్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**
**- పారిశుద్ధ కార్మికులకు సన్మానించిన తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో పల్లె చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యాని దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచడంలో వారి శ్రమ మరువలేనిది అన్నారు. అలాగే కార్మికుల సేవలను కొనియాడారు. వారిని గౌరవప్రదంగా పార్టీ నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల జవాన్ శేఖర్,పారిశుధ్య కార్మికులు, బిజెపి నాయకులు రావుల భాస్కర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, కృష్ణ సంతు గాడ్, సిహెచ్ వెంకటరమణ గుప్తా, బబ్లు, నరసింహ, మజర్ భాయ్, సురేష్ ఎన్నో శంకర్ రెడ్డి, రామారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి మల్ రెడ్డి రంగారెడ్డికి ఆహ్వానం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీల రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం ఈనెల 18న హైదరాబాద్ తార్నాక లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుగ్గాని శ్యామల తెలిపారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీల రాష్ట్రస్థాయి ప్రస్తుత సమావేశానికి విచ్చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

# కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించము**
**- రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలి**
**- నిరసనలో పాల్గొన్న కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులు**




**బోయినపల్లి, ఏప్రిల్ 15.(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల (ఆర్టిసన్ మ్యాన్డ్ పీస్ రేట్) కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు తమ నిరవదిక సమ్మె కొనసాగుతుందని తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈనేపథ్యం లో తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ బోయినపల్లి లోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె కొనసాగిస్తు తమ నిరసనను తెలియజేస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిసన్ కార్మికులకు ఎపిఎస్సిఈబి రూల్స్ కన్వర్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2016 కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పని చేస్తు ఇప్పటికి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిసన్ లుగా గుర్తించాలని,విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు కనీస ప్రభుత్వ వేతనాలు చెల్లించాలని అన్నారు. విద్య అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సర్కిల్ బోయినపల్లి డివిజన్ జెఎసి చైర్మన్ హరి ప్రసాద్,కన్వీనర్ లు ఎండి ముజీబ్,మోహన్,రాంప్రసాద్,రా జు,భాను,మంజుల,లలిత,స్వాతి,సరిత,సుమలత,యాదగిరి,స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలి :మంజుల కార్మికురాలు**

సీఎం దయతలిచి ఎన్నో సంవత్సరాలుగా తాము ఎదురుకుంటున్న సమస్యలను తీరుస్తారని ఆశిస్తున్నాము ఎంతోమంది ఉదోగులు ఫైర్ ప్రమాదాలలో పిట్టల రాలిపోతూన్నాబు మరికొంత మంది కళ్ళు చేతులు కోల్పోతూ కుటుంబాలు అందలవుతున్నారు సంస్థను నమ్ముకుని జీవిస్తున్న తమను కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలి





**. కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులను పెర్మనెంట్ చేయండి :హరిప్రసాద్**

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులను పెర్మనెంట్ ఉద్యుగులుగా గుర్తించాలి అర్హతలను బట్టి వేతనాలను క్రమబద్ధీకరించాలి సస్యాలు పరిష్కారం అయ్యే అంతవరకు సమ్మె కొనసాగిస్తాం.

# కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 'ఆరైవ్ ఆలైవ్' అవగాహన కార్యక్రమం

**-ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనను తప్పకుండా పాటించాలి**
**- తొందరపాటు, అతివేగం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి**
**- ప్రాణం ఎంతో విలువైంది దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత**
**- కూకట్ పల్లి అదనపు డీసీపీ సుదర్శన్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం కూకట్ పల్లి జెనెసిస్ స్కూల్‌లో కూకట్ పల్లి పోలీసుల ఆధ్వర్యంలో 'ఆరైవ్ ఆలైవ్' కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి అదనపు డీసీపీ సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన విధానంలో మార్పులు, సరైన నిద్ర లేకపోవడం, తొందరగా వెళ్లాలనే ఆలోచనల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ ప్రాణం ఎంతో అమూల్యమైనదని, దానిని కాపాడుకోవడం అలాగే తమపై ఆధారపడి ఉన్న కుటుంబాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. "స్టార్ట్ ఎర్లీ --గో స్లోలీ --రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని సురక్షితంగా ప్రయాణం సాగించాలని సూచించారు. హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనే అపోహతో కొందరు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నారని, అయితే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రాణాలకే తీవ్రమైన ప్రమాదం పొంచి ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ తరహా అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో



నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెనెసిస్ స్కూల్ విద్యార్థులు, కూకట్ పల్లి లా ఢ ఆర్డర్ ఎస్ హెచ్ ఓ వెంకట సుబ్బారావు, కూకట్ పల్లి ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ తిమ్మప్ప, పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో పేదల కళ్లల్లో ఆనందం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- దుద్దాగు గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలంలోని దుద్దాగు గ్రామంలో నూతనంగా నిర్మించిన గూడెం చంద్రకళ ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్ తో కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే సొంత ఇల్లు అత్యవసరమని పేర్కొన్న ఆయన, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఎంపిటిసి ఎల్లన్న, సింగప్పగూడ సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ మహమ్మద్ నవాజ్, తలారి మాణిక్యం, బుర్ల మహేష్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సర్పంచ్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు**

**5 నుండి 15 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కాపాడాలి**

**సహకరించిన అధికారులపై కేసులు నమోదు చేయాలి**

**నిజమైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్**



**యాచారం ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ఆసైన్మెంట్ భూమిని అక్రమంగా కబ్జా చేసి ఇంటి నెంబరు వేయించుకునేలా సాయపడిన వారిపై చర్యలు తీసుకోవాలని మొండి గౌరెల్లి సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆర్డిఓ అనంతరెడ్డి, తహసిల్దారు అయ్యప్ప, ఎంపీడీవో ఆఫీసులో సూపరింటెండెంట్ శైలజకు వినతి అందజేశారు. గ్రామములో అసైన్మెంట్ సర్వే నెంబర్లు 19, 68, 127 వీటిలో 127 సర్వే నెంబర్లలో మాజి సర్పంచ్ బండిమీది కృష్ణ, మాజీ వార్డు మెంబర్ ఎట్టి లక్ష్మయ్య కొంత మంది భూమిని కబ్జా చేసి గత పంచాయతి కార్యదర్శిని బెదిరించి ఇంటి నెంబర్లు వేయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి నకిలీ పాస్ బుక్ లు పొందినవారిని కఠినంగా శిక్షించి వారి పాస్ బుక్ లు రద్దు చేయాలనీ కోరారు. అక్రమంగా కబ్జా చేసిన వారిపై అక్రమంగా ఇంటి నంబర్ ఇచ్చిన అధికారల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి దాదాపు 5 నుండి 15 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డ్ సభ్యులు తాండ్ర రవీందర్, తాండ్ర యాదయ్య, బోరిగ మంగమ్మ యాదయ్య, గోరటి జగదీశ్వర్ వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# సోషల్ మీడియా ట్రెండ్స్ వెంట పడకండి ట్రాఫిక్ రూల్స్ పాటించండి:

**- సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కె ఎల్ హెచ్ యూనివర్సిటీ, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత,సామాజిక బాధ్యతపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, ఐపీఎల్ జట్లు,సినిమా హీరోల గురించి యువతలో విపరీతమైన చర్చ జరుగుతోందని సీపీ గుర్తించారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా బృందాలు ఎప్పుడైనా మన వ్యక్తిగత క్షేమం గురించి అడిగారా అని ప్రశ్నించారు. కేవలం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు,సమాజం మాత్రమే మన క్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారి కోసం మనం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ.. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని హితవు పలికారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు లేదా రోడ్లపై నడిచేటప్పుడు మొబైల్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కెరీర్ మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ఇది రోడ్డు భద్రత యొక్క ఆవశ్యకతను సభలో ఉన్న వారందరికీ స్పష్టం చేసింది. రోడ్డు ప్రమాదాల తీవ్రతను విద్యార్థులకు వివరిస్తూ, గతంలో తమ కుటుంబాల్లో ఎవరికైనా ప్రమాదాలు జరిగాయా అని సీపీ అడగగా,పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భం గా దీక్షిత మాట్లాడుతూ... 2001 సమయంలో మా నాన్నగారు ఒక భయంకరమైన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆ ప్రమాదంలో ఆయన తన రెండు కాళ్లను కోల్పోయారు. ఆ అనుకోని సంఘటన వలన మా కుటుంబానికి కోలుకోలేని దెబ్బ తగిలించింది. అంతే కాకుండా మా జీవితాలను ఆర్థికంగా,సామాజికంగా, మానసికంగా పూర్తిగా మార్చివేసింది. అదే సమయంలో నేను కూడా రోడ్డు ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. ఒక చిన్న అజాగ్రత్త ఎంతటి పెద్ద విషాదానికి దారి తీస్తుందో మేము అనుభవించాం. ఆ ఘటనలు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని చేదు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందుకే పోలీసులు, అధికారులు చెబుతున్నట్లుగా,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కంటే, అది జరగకముందే జాగ్రత్తపడటం ఎంతో ముఖ్యము. రోడ్డుపై మనం తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు మన ప్రాణాలను మాత్రమే కాదు, మనపై ఆధారపడిన కుటుంబాన్ని కూడా కాపాడుతాయి. కాబట్టి బాధ్యతగా వాహనాలు నడుపుతూ... ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా జీవిద్దాం. మరో రోడ్డు ప్రమాద బాధితుడు, విద్యార్థి ఆల్బర్ట్ మాట్లాడుతూ..నేను ఒక ప్రమాదానికి గురయ్యాను, నాకు తీవ్ర గాయాలయ్యాయి. అది నాకు ఎంతో గుణపాఠాన్ని నేర్పింది. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎడమ,కుడి వైపుల గమనిస్తూ ఉండటం మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం చాలా ముఖ్యం. నాకు ఎదురైన ఆ అనుభవం ద్వారా నేను తెలుసుకున్నది ఏమిటంటే, ప్రయాణంలో వేగం కంటే ప్రాణం ముఖ్యం. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు చిన్ స్ట్రాప్(హెల్మెట్ బెల్ట్ ) ను సరిగ్గా పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భం గా రియా మాట్లాడుతూ... తాను టీవీల్లో మరియు రోడ్లపై జరిగే ప్రమాదాలను చూసినప్పుడు,సురక్షితంగా వాహనాలు నడపడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నానని తెలిపారు. తన వ్యక్తిగత అనుభవాల వల్ల ఈ అవగాహన మరింతగా పెరిగిందని అన్నారు. మనం బయటకు వెళ్లిన ప్రతిసారి ఇంట్లో మన కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని,అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సురక్షితంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం మన బాధ్యత అని, కుటుంబం కోసం జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని,రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ మరియు రియాను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సదస్సులో ట్రాఫిక్ డీసీపీ–× జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ–× జి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ సిహెచ్. శ్రీధర్, కె.ఎల్. హెచ్ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డీఐ విజయ్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులను కలిసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**–బోయినపల్లి, ఏప్రిల్ 15.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి మరియు పార్టీ బలోపేతంపై చర్చించేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, వివిధ ప్రాజెక్టులపై ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రికి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను అధికంగా కేటాయించేలా అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి మరియు టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యేతో సుదీర్ఘంగా చర్చించారు.



## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు




**తలకొండపల్లి ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఉద్యాన పట్టు పరిశ్రమ ఏపీడి కిషన్ రావు, హెచ్ఓ హేమబిందులు పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన రైతులు పెంటారెడ్డి,సాయిరెడ్డిల ఆయిల్ పామ్ తోటలో బుధవారం ఉద్యాన శాఖ అధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటల సాగు, పెంపకంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యాన పట్టు పరిశ్రమ ఏపీడి కిషన్ రావు, హెచ్ఓ హేమబిందు,ఆయిల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో పకృతి వైపరీత్యాల వలన ఎటువంటి నష్టం వాటిల్లదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆయల్ పామ్ పెంపకంపై సబ్సిడీల వివరాలు రైతులకు తెలిపారు. ఆయిల్ పామ్ పెంపకంకై రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. పంట దిగుబడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయాలపై ఉద్యాన శాఖ అధికారులు రైతులకు వివరించారు. ఈ ఆయిల్ పామ్ సాగును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారి ప్రమోద్ కుమార్,తలకొండపల్లి ఉద్యాన శాఖ ఇంఛార్జ్ సీతారాం,కొండల్ రెడ్డి,చంద్రధన గ్రామ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,బదునాపూర్ వార్డు సభ్యులు లక్ష్మీకాంత్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ బియ్యం పట్టివేత కేసు నమోదు

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బుధవారం వనస్థలిపురం పోలీసులు పిడిఎస్ రైస్ రాధా డైరీ ప్రొడక్ట్స్ కిరణం షాపు హుడా సాయి నగర్ నందు రైడ్ చేసి ఏడు క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది అట్టి కిరణం షాపు నడుపుతున్న వ్యక్తి యొక్క వివరాలు బిర్దార్ ఉమారావు తండ్రి గణపతి రావు వయసు 60 సంవత్సరాల వృత్తి వ్యాపారం నివాసం సాయి నగర్ వనస్థలిపురం. ఇతడి పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు అని తెలియజేశారు

# అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

**- చేవెళ్ల ఫైర్ ఆఫీసర్ ఎం. రవీందర్ రెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు అధికంగా సంభవించే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఫైర్ ఆఫీసర్ ఎం. రవీందర్ రెడ్డి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా బుధవారం మున్సిపల్ కేంద్రంలోని బస్ స్టేషన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్నిప్రమాదం సంభవించిన ప్పుడు భయపడకుండా ముందుగా కారణాన్ని గుర్తించి వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా వేసవిలో మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉండటంతో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగితే పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొనే విధానాలను వివరించారు. మండే పదార్థాలను ప్రమాద స్థలం నుంచి దూరంగా ఉంచడం, సాధ్యమైనంతవరకు మంటలను అదుపులోకి తేవడానికి ప్రయత్నించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, దుర్గాదాస్, కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహ, శివకుమార్, రమేష్, రవీందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం

**-ఎంపీడీవో రాధా రాణి**



**యాచారం ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నేడు మండల స్థాయిలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. ప్రభుత్వ ప్రామాణిక నిర్వహణ విధానాల మేరకు ఈ సమావేశం జరగనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10.00 గంటలకు డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో సమావేశం జరగనున్నట్లు చెప్పారు. సమావేశానికి సర్పంచులు, మండల ప్రత్యేక అధికారి, నోడల్ అధికారి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత సమయానికి హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## జార్జి రెడ్డి 54 వర్ధంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించిన పి డి ఎస్ యు విద్యార్థి నాయకులు



**ఉప్పల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** పి డి ఎస్ యు ఫౌండర్ జార్జి రెడ్డి 54 వర్ధంతి సందర్భంగా ముసరాంబాగ్ టీవీ టవర్ చౌరస్తా నుండి పి డి ఎస్ యు హైదరాబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో 50 మంది తో బైక్ ర్యాలీ జార్జిరెడ్డి స్థూపం వరకు ర్యాలీ తదనంతరం జార్జిరెడ్డి స్తూపానికి దండలేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కే గణేష్ పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి కే వంశీ కుమార్ జిల్లా నాయకులు ప్రవీణ్ ధనరాజు శ్రీనాథ్ శశి వంశీ నరసింహ సూర్య ధనుష్ వాసు సుదర్శన్ మహేష్ అరుణ్ నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన కూన శ్రీనివాస్ గౌడ్ ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ నివాసంలో వారి సన్నిహితులు పూలమాలలతో, శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో నెమూరి రాములు గౌడ్ , వెంకటేష్ గౌడ్ , చిట్టిబాబు శ్రీనివాస్, మరియు బాలప్ప శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు రమేష్ గౌడ్, వెంకటేష్ ( జర్నలిస్ట్) పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా అంగన్ వాడి టీచర్లకు నూతన "సెల్ ఫోన్లు" అందజేత



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి )** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీడీపీవో అధికారిణి రేణుక ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా కుత్బుల్లాపూర్ లోని దాదాపు 190 మంది అంగన్ వాడి టీచర్లకు నూతన సెల్ ఫోన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కృష్ణప్రియ, భాగ్య, జ్యోతి, వరలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో దేవాలయాలకు పెద్దపీట

**- తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న ప్రాచీన దేవాలయాలు.**

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్వర్యంలో నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి.**

**- రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి.**

**- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**తలకొండపల్లి ఏప్రిల్15 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి,సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,పూర్వీకుల సంప్రదాయాలను గౌరవిస్తూ,దేవాలయాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన నాయకులతో కలిసి తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో దేవాలయాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. వెల్జాల్ మాజీ ఎంపీటీసి శ్రీనివాస మూర్తి వేదాద్రి అభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యేతో పలుమార్లు వివరించారని కొనియాడారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి వెల్జాల్ వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయానికి మొదటి దపాగా రూ. 3 కోట్లు,రెండవ దఫాగా రూ. 2 కోట్లతో మొత్తం వేదాద్రి ఆలయ అభివృద్ధి కోసం రూ. 5 కోట్లు కేటాయించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్,డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్త,అజీమ్,డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్,మాజీ ఎంపీటీసీ రాములు,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ నాయకులు రవికిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో మహిళా సాధికారతకు కొత్త ఊపిరి..

**"ఇందిరా మహిళా శక్తి" టిఫిన్ సెంటర్ ప్రారంభం**

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**



**అల్వాల్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** అల్వాల్: మహిళా సాధికారతకు మరింత బలాన్ని చేకూర్చే దిశగా మరో కీలక అడుగు పడింది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ఈరోజు ఆల్వాల్ లయోలా కాలేజ్ సమీపంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్, అల్వాల్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇందిరా మహిళా శక్తి" టిఫిన్ సెంటర్ మరియు ఫిష్ ఫ్రై దుకాణాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ వ్యాపారాన్ని శివాత్మక మహిళా పొదుపు సంఘం సభ్యురాలు శ్రీమతి శ్యామల రవి ఆధ్వర్యంలో ప్రారంభించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారు, ఆల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మాజీ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకురాలు శ్యామల రవి గారితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా స్థానిక మహిళలు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇలాంటి చిన్న వ్యాపారాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ముందుకు వచ్చి స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్యలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి వేగవంతంగా పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చార

# ఏడు క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను పట్టుకున్న వనస్థలిపురం పోలీసులు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)** ప్రభుత్వం చౌక ధరల దుకాణాలు( రేషన్ షాపులు) ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్న క్రమంలో పోలీసులు వలపన్ని పట్టుకున్న సంఘటన వ–నస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని హుడా సాయి నగర్ లో నివసిస్తున్న బిర్దార్ ఉమారావు(60) అనే వ్యక్తి రాధా డైరీ ప్రొడక్ట్స్ కిరాణం పేరిట షాపు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో రేషన్ షాపుల నుండి బియ్యాన్ని తీసుకున్న పేద ప్రజల నుండి ఆ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు అతడి షాపుపై దాడులు నిర్వహించి ఏడు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవిబాబు పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి పిడిఎస్ రైస్ ను కొనుగోలు చేసిన, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లుగా సమాచారం అందిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై అనిల్ కుమార్ హెచ్చరించారు.

# మీసేవా కేంద్రంపై ఏసీబీ సోదాలు

### - దళారుల ద్వారా పౌర సేవలలో అవినీతి ఆరోపణలు



**అల్వాల్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రాంతంలోని మీసేవా కేంద్రంలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అకస్మాత్తుగా సోదాలు నిర్వహించారు. పౌర సేవల పత్రాల జారీ ప్రక్రియలో దళారుల ద్వారా అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు అందడంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. స్థానికంగా ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ ధృవపత్రాలు, నివాస ధృవపత్రాలు వంటి కీలక సేవల కోసం ప్రజలు మీసేవా కేంద్రాలను ఆశ్రయిస్తుంటారు. అయితే, ఈ సేవల కోసం నిర్దిష్ట ఫీజులకు మించి డబ్బులు తీసుకుంటున్నారని, దళారుల ద్వారా వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు మీసేవా కార్యాలయంలోని రికార్డులు, కంప్యూటర్ డేటా, లావాదేవీల వివరాలను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ప్రశ్నిస్తూ, వసూలైన నగదు, రసీదులపై సవివరంగా విచారణ జరిపారు. అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన అధికారులు, దళారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఇదే సమయంలో, మీసేవా కేంద్ర సిబ్బందికి జిహెచ్ఎంసి మరియు రెవెన్యూ విభాగాల అధికారులతో ఉన్న అనుబంధాలపై కూడా ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ సంబంధాల ద్వారా పత్రాల మంజూరు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరిగాయా అన్న కోణంలో విచారణ కొనసాగుతోంది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు హెచ్చరించారు. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఐక్యత ట్రస్ట్ అధ్వర్యంలో ఎస్ఐ,కానిస్టేబుల్ కోసం ఉచిత శిక్షణ

### - శిక్షణ తరగతులు ప్రారంబించిన ఐక్యత ట్రస్ట్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి/కడ్తాల్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి);** గ్రామీణ యువత లక్ష్య సాధనకు ఆర్థిక పరిస్థితులు అడ్డు కాకూడదనే సంకల్పంతో అందరికి అందుబాటులో ఉచిత కోచింగ్ సెంటర్లు ఐక్యత ట్రస్ట్ అధ్వర్యంలో ఎర్పాటు చేస్తూ ట్రస్ట్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి యువతకు అండగా నిలుస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని కర్కల్‌పాడ్ గ్రామంలో ఐక్యత పౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ఐ,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతుల కేంద్రాన్ని కడ్తాల్ సీఐ గంగాధర్,ఎస్సై వరప్రసాద్‌లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ద్వారా సేవలను అందిస్తున్నామని అన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలోనే కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు ఎర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో ప్రతిభావంతులైన యువత,ఆర్థిక స్తోమత లేక పట్టణాలకు వెళ్లి కోచింగ్ తీసుకోలేక తమ కలలను మధ్యలోనే వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు,కోచింగ్ ఫీజులుహాస్టల్ ఖర్చులు,ప్రయాణ వ్యయాలు
ఇవన్నీ భరించలేక చాలా మంది యువత తమ లక్ష్యాలకు దూరమవుతున్నారని కొనియాడారు. అలాంటి నిరుపేద యువతకు అండగా నిలవడానికే ఈ ఉచిత కోచింగ్ శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. డబ్బులేక చదువు ఆగిపోవడం అనేది ఒక కుటుంబానికే కాదు సమాజానికే నష్టం అని పేర్కొన్నారు. గ్రామాల్లోనే యువతకు నాణ్యమైన కోచింగ్ అందాలని,పేద విద్యార్థులు కూడా పెద్ద లక్ష్యాలు సాధించాలిఅవకాశాలు అందరికీ సమానంగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తరించి,ప్రతి గ్రామీణ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. దీంతో ఇకపై పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాల దగ్గరలోనే నాణ్యమైన కోచింగ్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కడ్తల్ సీఐ గంగాధర్,ఎస్ఐ వరప్రసాద్ మాట్లాడుతూ..సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ట్రస్ట్ ద్వారా గ్రామీణ యువత సమస్యలను అర్థం చేసుకుని,ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగ యువత కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని,గ్రామీణ నిరుపేద యువతకు నిజమైన మార్గదర్శకంగా నిలుస్తున్నారని కొనియాడారు. సరైన దిశలో కృషి చేస్తే గ్రామీణ యువత కూడా పోలీస్ శాఖలో ఉన్నత స్థానాలు సాధించగలరని,అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. సుంకిరెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసించారు.

**స్థానిక యువత మాట్లాడుతూ...**
డబ్బులేక కోచింగ్ తీసుకోలేకపోతున్న మాలాంటి నిరుద్యోగ యువతకు ఈ ఉచిత శిక్షణ తరగతులు ఒక గొప్ప వరంగా మారాయి అని తెలిపారు. సుంకిరెడ్డి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించి,ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ తేజీ రామ్ తో పాటు పరిసర గ్రామాల సర్పంచ్ లురామ్ చందర్,అమర్ సింగ్,చిట్టి రమేష్ నాయక్,దాస్ నాయక్,రమేష్ నాయక్,వార్డు సభ్యులు విశ్వ అకాడమీ లెక్చరర్లు విశ్వ,బిక్షు లతో పాటు స్థానిక నాయకులు,యువత,జలాల్,సురేందర్,మహేష్,జహంగీర్,రఘు,లింగం,మల్లేష్ నాయక్, నాగేష్ నాయక్ లతో పాటు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రముఖ సింగల్ మంగ్లీ అడిషనల్ డీ జీ పీ మహేష్ భగవత్ కు ఫిర్యాదు

### -నాకు పాడటమే వచ్చు స్కాంలు తెలియవు సింగర్? మంగ్లీ ఆవేదన



**హైదరాబాద్ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి ) :** తనకు పాటలు పాడటం మాత్రమే వచ్చని స్కాంలు చేయటం తెలియదని సింగర్ మంగ్లీ పేర్కొన్నారు. తాను తప్పు చేసినట్టు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారంతో మానసికంగా నలిగిపోతున్నానని అన్నారు. డీజీపీ కార్యాలయానికి బుధవారం వచ్చిన ఆమె అదనపు డీజీ (శాంతిభద్రతలు) మహేశ్? భగవత్ కు ఈ మేరకు ఫిర్యాదు ఇచ్చారు. తనపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంగ్లీ కోరారు. అనంతరం డీజీపీ కార్యాయం వద్ద మీడియాతో మాట్లాడుతూ పేదరికం నుంచి వచ్చిన తనకు డబ్బు విలువ తెలుసు అని మంగ్లీ చెప్పారు. తనపై జరుగుతున్న ప్రచారంతో నెలరోజులుగా నా ప్రోగ్రామ్స్?, రికార్డింగులు అన్నీ వదులుకున్నానన్నారు. బాధితులకు అండగా ఉంటానని చెప్పారు. మధు నాయక్?, హిమాకాంత్ రెడ్డి, రామావత్ మధు, సిద్ధూ, న్యాయవాది సుబ్బారావులపై అదనపు డీజీకి ఫిర్యాదు ఇచ్చినట్టు తెలిపారు.
మంగ్లీ తరపు న్యాయవాది మాట్లాడుతూ తప్పు చేసిన వాళ్లే బాధితులుగా పోలీస్? స్టేషన్? కు వస్తున్నారని చెప్పారు. సుభాక్షేత్ర బిజినెస్? అన్న పేరుతో కంపెనీని ఏర్పాటు చేసింది. దానికి ఎండీగా ఉన్నది మధు అని తెలిపారు. బాధితుడ్ని అని చెప్పుకొంటూ మీడియాతో మాట్లాడుతున్న హిమాకాంత్ రెడ్డి ఆ కంపెనీకి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ గా ఉన్నట్టు చెప్పారు. జరిగిన మోసంతో మంగ్లీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపితే నిజానిజాలు అన్నీ బయటకు వస్తాయన్నారు.

# వేసవిలో పక్షుల ప్రాణాలను కాపాడండి

### ---పిలుపునిచ్చిన పాఠశాల చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి.



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి )**మీ బాల్కనీ, టెర్రస్ లేదా కిటికీ అంచులో గిన్నెలో నీళ్లు పెట్టండి. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ దాహంతో ఉన్న పట్టణ పక్షులు నీరు అందక సొమ్మసిల్లి, మరణం బారిన పడతాయి. ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వేదికగా నిలిచింది. పాఠశాల చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి చిన్నారుల సమక్షం లో పక్షులకు నీరు పెట్టి చిన్నారులు కూడా ఇలాంటి మంచి అలవాట్లు నేర్చుకోవాలని హితబోధ చేశారు. మీరు పెట్టే ఒక గిన్నె నీళ్లు వాటికి ప్రాణం పోసే సురక్షిత స్థలం అవుతుందనివిద్యార్థులకు విశదీకరించారు. నీడ ఉన్న చోట రోజూ శుభ్రమైన, తాజా నీళ్లు ఉంచడం వాటికి ఎంతో మేలు చేస్తుంది అని వారికి తెలియచేశారు.

# మాతృమూర్తికి ఘనంగా నివాళు లర్పించిన మధుయాష్కి గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం హయత్ నగర్ లోని ఆమె సమాధి వద్దకు చేరుకొని సమాధిపై పూలమాలలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మధు యాష్ కి గౌడ్ తన తల్లితో ఉన్న అనుబంధాన్ని ఆమెతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్వంతమయ్యారు. నవ మాసాలు మోసి జన్మనిచ్చి నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించిన తన మాతృమూర్తితో గడిపిన ప్రతి క్షణాన్ని తన జీవితాంతం మరచిపోలేనన్నారు

# 2 బి హెచ్ కె కాలనీల వాణిజ్య దుకాణాల వేలానికి వ్యతిరేకంగా అల్వాల్ ఆర్డిఓ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్న



**అల్వాల్, ఏప్రిల్ 15: (ప్రజా జ్యోతి)** అల్వాల్ లోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2 బి హెచ్ కె కాలనీలలోని వాణిజ్య దుకాణాలను వేలం వేసి అమ్మవద్దని డిమాండ్ చేస్తూ అల్వాల్ (ఆర్డిఓ) కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు అశోక్, రాజశేఖర్ మాట్లాడుతూ, జిల్లాలోని 16 2దీఎఖ కాలనీలలో ఉన్న 992 వాణిజ్య సముదాయాలను వేలం ద్వారా విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ కాలనీలలో వాణిజ్య సముదాయాలను నిర్వహణ ఖర్చుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. వాణిజ్య సముదాయాల ద్వారా వచ్చే ఆదాయం లిఫ్టులు, మెయింటెనెన్స్ పనులకు వినియోగించవచ్చని, తద్వారా నివాసితులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉండేదని తెలిపారు. అయితే ఇప్పుడు వాటిని విక్రయిస్తే మెయింటెనెన్స్ ఖర్చులు పూర్తిగా ప్రజలపై పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల వాణిజ్య సముదాయాల వేలం ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని, అలాగే 2దీఎఖ కాలనీలలో అసంపూర్ణంగా ఉన్న పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, లింగస్వామి, శంకర్ పాల్గొన్నారు. అదేవిధంగా పార్టీ నాయకులు భాస్కర్, చైతన్య, శ్రీను, శ్యామ్, చలపతి, శ్రీనివాస్ మరియు 2దీఎఖ కాలనీ నివాసితులు జ్యోతి, గోపాల్, లక్ష్మి, సురేష్, శ్రీనివాస్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తులకు సర్పంచ్ పరామర్శ



**తలకొండపల్లి ఏప్రిల్15 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల ఎ ధిలోని జంగారెడ్డి పల్లి,కర్కాస్ తాండ మార్గమధ్యలో ఎదురెదురుగా రెండు బైకులు బుధవారం ఢీకొనడంతో ఇరువురికీ బలమైన గాయాలు తగిలాయి. జంగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్,వార్డు సభ్యులు శ్రీశైలం గౌడ్‌లు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని ఇరువురు జంగారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు అనంతరెడ్డి,యాదయ్య గౌడ్‌లగా గుర్తించి వెంటనే అంబులెన్స్ సహకారంతో హైదరాబాదులోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. వేర్వేరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తులను సర్పంచ్ పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. హైదరాబాదు లోని గ్లోబల్ హాస్పిటల్స్ లో అనంతరెడ్డి,కామినేని హాస్పిటల్ లో యాదయ్య గౌడ్‌లు చికిత్స పొందుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ ఉప్పల అఖిల్‌కు యాక్సిడెంట్ వివరాలు తెలిపినట్లు చెప్పారు. వారు సంబంధిత డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేసుకుంటానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ మల్లేష్ పేర్కొన్నారు.

## యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి

### -సీపీ డా.ఎం. రమేష్, డీసీపీ జే.రంజన్ రతన్ కుమార్ సూచన



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ) :** విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు, డ్రగ్‌ల దుష్ప్రభావాలపై జాగ్రత్తలు కల్పించేందుకు కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు పాల్గొని విద్యార్థులతో మమేకమై సురక్షిత రోడ్డు వినియోగంపై సూచనలు అందించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రాణాల విలువను గుర్తించి రోడ్లపై బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే భావోద్వేగ, సామాజిక ప్రభావాలను వివరించారు. కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ డా.ఆనంద్ బెతపూడి, కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్.కొనేరూ లక్ష్మణ్ హవీష్ లు మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వర్క్‌షాప్ లో విద్యార్థుల్లో రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై మరింత అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీఏ కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు



**ఖైరతాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :** పేద రైతుల భూములను ఆక్రమిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంత్రివర్గం నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని యాదవ జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆయనకు సహకరించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జేఏసీ నాయకులు, భూ బాధితులు పలు ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని రంగధంపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 974, 975, 978, 979, 988, 1005, 1006లో ఉన్న 42 ఎకరాల భూమిని 1960లో రాగం మల్లయ్య కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ఆయన వారసులు---రాజయ్య, రఘు, మోహన్---ఆ భూమిలో సాగు చేస్తూ జీవిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రైతు బంధు ప్రయోజనాలు కూడా పొందుతున్నారని తెలిపారు.

# పీర్జాదిగూడలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా కేటీఆర్

**కోతల రాయుడు కేటీఆర్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తుంగతుర్తి రవి**

**కేటీఆర్ గురువింజ నీతులు మానుకోవాలి..**

**ప్రజా సమస్యలు పట్టించుకోని మీకు.. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు..**

**కేటీఆర్ పై తుంగతుర్తి రవి ఫైర్**



ఉప్పల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి

పీర్జాదిగూడలో జరిగిన బిఆర్ఎస్ సభలో కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, కాంగ్రెస్ సర్కార్ పై చేసిన విమర్శలను, అనుచిత వ్యాఖ్యలను పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తీవ్రంగా ఖండించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని, అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయని, కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో అంతులేని అవినీతి జరిగిందని, తన మచ్చ తాను చూసుకోకుండా గురువింద గింజ మాదిరిగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరమని, కెసిఆర్ గెలిస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించి అధికారం రాగానే గద్దెనెక్కిన కేసీఆర్ అడుగడుగునా తెలంగాణ ప్రజలను మోసం చేసి, ప్రజలను వారి సమస్యలను గాలికి వదిలేస్తే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా కేటీఆర్ కు బుద్ధి రావడం లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా చేసిన కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంతో మంది నిరుపేదల సొంతింటి కలను సహకారం చేశారని, అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, గడచిన 30 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డుల పునరుద్ధరణ మరియు నిరుపేదలకు సన్నబియ్యం వంటి, పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని, ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా బి ఆర్ ఎస్ నేతల అక్రమ సామ్రాజ్యాలను నేలమట్టం చేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కాపాడుతుందని, కబ్జా కోరల కబంధహస్తాలలో చిక్కుకున్న వందలాది చెరువులను హైడ్రా కాపాడిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకోవాలని, పీర్జాదిగూడలో ఎంతో ఆడంబరంగా ఎస్ ఎన్ డి పి పనులకు శంకుస్థాపన చేసిన కేటీఆర్ ఆ పనులను ఎందుకు పూర్తి చేయలేకపోయారు, 8 ఏళ్లు గడుస్తున్న కేంద్రాన్ని ఒప్పించలేక ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు అర్ధాంతరంగా ఆపి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మీరు ఉప్పల్ నారపల్లి ఎలివేటర్ కారిడార్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు, పీర్జాదిగూడ –కాచవోని సింగారం వరకు ప్రారంభించి వదిలేస్తే ప్రజల అవస్థలను చూడలేక కాంగ్రెస్ ప్రభుత్వం అతి కొద్ది సమయంలో ఆ రోడ్డు పనులను శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసింది, గడచిన 30 నెలల్లో పీర్జాదిగూడలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించడానికి మీరు సిద్ధమా? అని తుంగతుర్తి రవి సవాలు

# ధోబీఘాట్‌లో బోర్‌వెల్ సమస్యకు శాశ్వత పరిష్కారం -- నీటి సరఫరా పునరుద్ధరణ

### - మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 15: (ప్రజా జ్యోతి)**

అల్వాల్ సర్కిల్ పరిధిలోని ధోబీఘాట్ ప్రాంతంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బోర్‌వెల్ మరమ్మతు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. స్థానిక ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. సమస్య పరిష్కారం కోసం నిరంతరం ఫాలోఅప్ చేస్తూ అధికారులను అప్రమత్తం చేయడంతో చివరకు మరమ్మతు పనులు చేపట్టబడ్డాయి. ఈ రోజు బోర్‌వెల్ మరమ్మతు పనులు విజయవంతంగా పూర్తి కావడంతో నీటి సరఫరా పునరుద్ధరించబడింది. దీంతో ధోబీఘాట్ ప్రాంతంలోని ప్రజలు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య నుంచి ఉపశమనం పొందారు. నీటి కోసం ఇంతకాలం ఇబ్బందులు పడిన స్థానికులు ఇప్పుడు సౌకర్యవంతమైన సరఫరా అందుబాటులోకి రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులు మాట్లాడుతూ, తమ సమస్యను పట్టించుకుని పరిష్కరించడానికి కృషి చేసిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడంలో ఆయన చూపుతున్న నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యలను పరిష్కరించడంలో ఆయన చురుకుదనం స్పష్టంగా కనిపిస్తోందని, ఇలాంటి చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ చందు, వెంకటేష్, శ్రీను, లలిత, రాము, విజయ తదితరులు పాల్గొన్నారు.

# కవాడిపల్లి గ్రామంలో అరైవ్-అలైవ్ కార్యక్రమం



**సర్పంచ్ కొలను ప్రసన్న లక్ష్మీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కవాడిపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీమతి కోలన్ ప్రసన్న లక్ష్మి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన – 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు–భద్రత,అలైవ్ – ఎరైవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విశ్వవిద్యాలయం,విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల వారు వేగనియంత్రణ కోసం బహూకరించిన బారికేడ్లను రోడ్డు పైన ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతుందన్నారు. ఒక మంచి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమం లో పాల్గొన్న రిటైర్డ్ ఆర్టీసీ సీనియర్ డ్రైవర్ బండారి నరసింహ మాట్లాడుతూ వేగం కన్నా క్షేమం మిన్న, అందరూ రోడ్డు పైన వేగ నియంత్రణను పాటించాలని కోరారు. అనంతరం

గ్రామపంచాయతి కార్యదర్శి రజనీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు 10 మందితో కూడిన ఒక గ్రూప్ ని ఏర్పాటు చేయడం జరిగిందని,రాబోయే రోజుల్లో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ రాసాల రాము యాదవ్, వార్డు సభ్యులు ఎర్రకోలు నిరోషా రవి యాదవ్, బొడిగె సురేష్ గౌడ్, ఇరుగు సాయి, విజ్ఞాన్ సంస్థల నుండి బొడిగె వెంకటేష్ గౌడ్ , జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య,ఉపాధ్యాయ,విద్యార్థి బృందం, యువజన సంఘాల నాయకులు మెరుగు ఉపేందర్ యాదవ్, మెరుగు సందీప్ యాదవ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం

**-మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ చేతుల మీదుగా రోడ్డు పనులు**

**- 9వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్**

**- బోనాల పండుగ దృష్ట్యా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచనలు**

**మొయినాబాద్: ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**
మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామం 9వ వార్డులో రూ. 15 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్, స్థానిక కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాబాద్ సోనియా దర్శన్ మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కీలకమని, ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. యెన్కెపల్లి గ్రామంలో ఏప్రిల్ 19న జరగనున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని రోడ్ల



నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని దర్శన్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. స్థానిక కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సీసీ రోడ12ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్, వార్డ్ ఆఫీసర్ వెంకటేష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్, సత్యనారాయణ గౌడ్, పెండ్యాల రఘు, అల్లం వెంకటేష్ గౌడ్, డప్పు శ్రీనివాస్, గజ్జెల సురేష్ యాదవ్ ,మల్లేష్, అల్లం సాయికిరణ్ గౌడ్, ఈదులకంటి మల్లేష్, మంగలి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంపై ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం




**సోమాజిగూడ,ఏప్రిల్15(ప్రజాజ్యోతి) :** మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భూమిని విక్రయించిన పట్టాదారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సులోచన రాణి మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని రంగధంపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 974, 975, 978, 979, 988, 1005, 1006లో ఉన్న 42 ఎకరాల భూ విషయంలో జేఏసీ నాయకులు, పలువురు చేస్తున్న ఆరోపణలు అసత్య ఆరోపణలు అని అన్నారు. ఇదే విషయంపై ఇది పూర్తిగా తమ కుటుంబ వ్యవహారమని, అన్నదమ్ముల మధ్య ఉన్న భూమిని స్వచ్ఛందంగా శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్‌కు విక్రయించామని తెలిపారు. ఈ వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు గానీ, అధికార దుర్వినియోగం గానీ జరగలేదని స్పష్టం చేశారు.

# దేవునిపడకల్ గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

**- చలివేంద్రం ఎర్పాటు చేసిన కెటిఆర్ అభిమాని అంబటి మల్లేష్.**



**తలకొండపల్లి ఏప్రిల్15 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అభిమాని అంబటి మల్లేష్ బుధవారం గ్రామ సర్పంచ్ కానుగల అనిత మల్లేష్ సహకారంతో దేవుని పడకల్ గ్రామ బస్టాండు ఆవరణలో చలివేంద్రం ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ మరియు మాజీ రైతు సంఘం అధ్యక్షులు రావిచెడ్ అంజయ్య గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నందున ప్రయాణికులకు మంచి శుద్ధమైన చల్లని నీరు అందుబాటులో ఉంచాలనే ఉద్యేశంతో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కడమోని రవి,వార్డు సభ్యులు రావిచెడ్ స్వామి గౌడ్,కాడమోని రాము,అంబటి లక్ష్మయ్య,కానుగుల మాదవి మల్లేష్,రాజమోని జ్యోతి లక్ష్మయ్య,మద్దూరి మాదవి మహేష్,రాజమోని మంజుల శ్రీనివాస్ గ్రామస్తులు అంబటి లింగయ్య,జంగయ్య,కుమ్మరి రవి,పద్మ,ఆంజనేయులు,పులిజాల మహేష్,ఎడ్ల రాజు,అంబటి వెంకటేష్,శ్రీను,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో వరుస వాహన చోరీలు

**రెండు వేర్వేరు ఘటనల్లో బైక్, స్కూటర్ అపహరణ -- పోలీసులు దర్యాప్తు ప్రారంభం**

**అల్వాల్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి )**అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన చోరీలు వరుసగా జరుగుతుండటం స్థానికులను కలవరపెడుతోంది. కొద్ది రోజుల వ్యవధిలోనే రెండు వేర్వేరు ఘటనల్లో బైక్, స్కూటర్ దొంగతనానికి గురవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. గుర్తుతెలియని వ్యక్తులు ఈ చోరీలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఓల్డ్ అల్వాల్‌లోని మంగాపురం కాలనీ ఫేజ్-3లో జరిగిన ఘటనలో, కోలా పోచయ్యకు చెందిన హోండా సీబీ యూనికార్న్ (టా10జుఖ7536) బైక్ దొంగిలించబడింది. ఈ నెల 12వ తేదీ ఉదయం సుమారు 10:15 గంటల నుంచి 11:15 గంటల మధ్యలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితుడి బావ ఇంటి ముందు వాహనాన్ని పార్క్ చేసి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌ను అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం బాధితుడు తన స్వగ్రామం (రాజమండ్రి సమీపం) నుంచి తిరిగి వచ్చి బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించగా, క్రైమ్ నంబర్ 344/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారుమరో ఘటనలో, బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలోని బర్టోంగూడలో స్కూటర్ దొంగతనం జరిగింది. జీడిమెట్ల గ్రామానికి చెందిన రొడ్డా శ్రీకాంత్ తన ఆక్టివా (టా09జుదీ2085)ను ఈ నెల 8వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో బాలాజీ స్వీట్ హౌస్ వద్ద పార్క్ చేసి కీ వాహనంలోనే వదిలి వెళ్లాడు. కేవలం 10 నిమిషాల తర్వాత తిరిగి వచ్చేసరికి వాహనం కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యాడు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు క్రైమ్ నంబర్ 345/2026 కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారుఈ రెండు ఘటనలపై అల్వాల్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు వాహనాలను ఎక్కడైనా పార్క్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా కీలు వాహనాల్లో వదిలి వెళ్లకూడదని పోలీసులు సూచించారు.
ఈ కేసులను హెడ్ కానిస్టేబుల్ ఎం. జీవన్ కుమార్ (ఎజ-2542) నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వరుసగా జరుగుతున్న వాహన చోరీల నేపథ్యంలో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# బోయిన్ పల్లి పరిధిలో పోలీసుల నిర్బంధ తనిఖీలు -- అక్రమ వస్తువుల స్వాధీనం



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 15.(ప్రజా జ్యోతి):** ప్రజలకు శాంతిభద్రతల పట్ల భరోసా కల్పించడమే లక్ష్యంగా విస్తృత స్థాయిలో నిర్బంధ తనిఖీలు నిర్వహించినట్లు మల్కాజిగిరి జోన్ డిసిపి జి. శ్రీధర్ తెలిపారు. సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ సి.ఐ తిరుపతి రాజు పరిధిలో అలీ కాంప్లెక్స్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో భారీ స్థాయిలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సుమారు 300 మంది పోలీసు సిబ్బందితో చేపట్టిన ఈ నిర్బంధ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి వెల్లడించారు. అలాగే ఒక డైరీ ఫామ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లీటర్ల ఆక్సిటోసిన్ రసాయనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఒక ఇంట్లో హుక్కా తయారీ యంత్రంతో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బోయిన్ పల్లి ప్రాంతంలో గంజాయి సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు, గంజాయి సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని, దీనికి ప్రజలు కూడా సహకరించాలని డిసిపి శ్రీధర్ సూచించారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఎంతో మేలు

**- దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం**

**తలకొండపల్లి ఏప్రిల్15 (ప్రజాజ్యోతి):**

తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన మద్దురి సుజాత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్‌లో ప్రథమ చికిత్స చేయించుకోని హాస్పిటల్ బిల్స్‌తో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలంకు వివరించడంతో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే చొరవతో బుధవారం మద్దురి సుజాతకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 19వేల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారునికి అట్టి చెక్కును బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం అధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రామస్వామి,గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్,పులిజాల కృష్ణయ్య,అంబటి ఇస్త్రారి,కానుగుల చంద్రమౌళి,తుమ్మల శ్రీను,కాడమోని యాదయ్య,తుమ్మల మల్లేష్,కానుగుల మల్లేష్,కాడమోని



లింగయ్య,తుమ్మల ఆంజనేయులు,పద్మ కుమార్,అంబటి శ్రీను,పద్మ పాండు,రాజమోని నరేష్,కాడమోని లింగం తదితరులున్నారు.

# నేడు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై ముఖ్య సమావేశం

**తలకొండపల్లి ఏప్రిల్15 (ప్రజాజ్యోతి):** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు దేవకి ఫంక్షన్ లో ఉ. 10.00 గం. లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. శ్రీకాంత్ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి మండల ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుందని ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమాల మండలంలోని ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు,యువకులు,ప్రజలు,అన్ని శాఖల మండల అధికారులు హాజరుకావాలని వారు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**బషీరాబాద్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం యాలల్ మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్ తండ్రి కిష్టప్ప ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 34 ఈ 1274, ట్రాలీ నెంబర్ టీఎస్ 34 ఈ 1149 ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు

## మద్యం మత్తులో పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి

### -మూడు రోజుల రిమాండ్ విధించిన కోర్టు.



**కోటపల్లి ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):**కోట్ పల్లి మండల పరిధిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న సమయంలో నాగసముందర్ గ్రామానికి చెందిన కమ్మరి పరమేష్ తండ్రి రాంచంద్రి వయసు 30 సంవత్సరాలు, వ్యక్తికి బ్రిత్ అనలైజర్ తో ఆల్కహాల్ పరిమితి చెక్ చేయగా ఆల్కహాల్ ఎక్కువ తీసుకున్నాడని పోలీసులు ఆ వ్యక్తి కి చలాన్ వేశారు,ఆయన మద్యం మత్తులో పోలీస్ స్టేషన్కు వెళ్లి పోలీసులతో దురుసుగా ప్రవర్తించడంతో ఇష్టానుసారంగా మాట్లాడడంతో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు, కోర్టు పరమేష్ కు మూడు రోజుల రిమాండ్ చేయడం జరిగింది, అని పోలీసులు తెలిపారు.

## ఈదురు గాలులకు కుప్పకూలిన బిఎస్ఎన్ఎల్ టవర్ 30 గ్రామాలకు నిలిచిపోయిన బిఎస్ఎన్ఎల్ సేవలు



**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో నిన్న రాత్రి ఈదురు గాలులు వర్షం భారీగా కురవడంతో కుల్కచర్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి బిఎస్ఎన్ఎల్ టవర్ ఒకసారిగా కుప్పకూలింది దీనివల్ల 30 గ్రామాల ప్రజలకు బిఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయి దీనిని వెంబడే పునరుద్ధరించాలని ప్రజలు కోరారు అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి భారీ చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలపైన పడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది ప్రజలు దీనిని గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని వారు కోరారు



## ఘనంగా ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు షేక్ సైబాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

### -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు షేక్ సైబాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ నివాసం నందు శాలువా కప్పి కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి రాజకీయ జీవితంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి,ఆర్ఎంపీ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు నర్సింలు, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన మండల ఎస్సై రమేష్ కుమార్



**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుట్టపహాడ్ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుల్కచర్ల మండల ఎస్సై రమేష్ కుమార్ హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యల వల్ల ఎన్నో ప్రాణనష్టాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహేంద్ర బహుదూర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఈ విషయాలను తెలియజేసి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ బోయిని పెద్ద అంజలయ్య ఉప సర్పంచ్ శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి సెక్రటరీ శ్రీమతి కవిత ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు




# రోడ్డుపై తాయి బజార్ సంత

### - రైతులపై గంప రుసుము వసూళ్లు వెంటనే నిలిపివేయాలి: సయ్యద్ షా మహమ్మద్ హుస్సైని

### -వేలంలో భారీ ధరలకు సంతలు దక్కించుచుకొని, రైతులపై అధిక రుసుములతో భారం



**పరిగి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ముజాహిద్ పూర్ గ్రామం, కుల్కచర్ల మండలం వికారాబాద్ జిల్లాలో ప్రతి మంగళవారం నిర్వహించే సంతను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేలం పాట ద్వారా ఒక సంవత్సరం కాలానికి వ్యాపారికి అప్పగించినట్లు తెలిసిందని, ఆ వ్యాపారి సంతకు వచ్చే రైతుల వద్ద నుండి ఒక గంపకు మరియు మూటకు ?30 నుండి ?50 వరకు రుసుము వసూలు చేస్తున్నారని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ఆర్పిఎస్) వికార్బాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహమ్మద్ హుస్సైని బుధవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు వ్యాపారస్తులు వేలంపాటలో పోటా పోటీగా అధిక మొత్తాలకు సంతను దక్కించుకొని, తరువాత ఆ డబ్బును తిరిగి సంపాదించుకోవడానికి రైతులపై అధిక రుసుములు విధిస్తూ దోపిడీ చేస్తున్నారని రైతులు వాపోతున్నారని ఆయన అన్నారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు తమ కష్టపడి పండించిన కూరగాయలను అమ్ముకునేందుకు ఎంతో కష్టపడి సంతకు చేరుకుంటున్నారని, సరైన రవాణా సౌకర్యం లేక ఆటోలు లేదా ఇతర వాహనాలకు అధిక కిరాయి చెల్లించి వస్తున్నారని తెలిపారు. ఉదాహరణకు ఒక రైతు 3 కిలోల పాలకూరను సంతకు తీసుకొచ్చి ఒక్క కిలోకు ?40 ధరకు అమ్మితే మొత్తం ?120 మాత్రమే వస్తాయని, అందులో గంప రుసుముగా ?30 చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. పంటను సంతకు తీసుకురావడానికి ఆటో కిరాయి ?60 అయ్యే పరిస్థితిలో మొత్తం ఖర్చు ?90 అవుతుందని, చివరికి రైతు చేతిలో మిగిలేది కేవలం ?30 మాత్రమే అవుతుందని ఆయన వివరించారు. ఈ పరిస్థితిపై రైతులు తీవ్రంగా బాధపడుతున్నారని తెలిపారు. ఇంతటితో ఆగకుండా సంతను ఆర్డబి రోడ్డుపై నిర్వహించడం వల్ల గ్రామానికి వచ్చే ఆర్టీసి బస్సులు, స్కూల్ బస్సులు, కార్లు ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హుస్సైని అన్నారు. సంత రోజున ట్రాఫిక్ సమస్యలు పెరిగి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రహదారిపైనే రైతులు కూర్చొని కూరగాయలు అమ్ముకోవాల్సి వస్తోందని, ఇలాంటి పరిస్థితుల్లో అనుకోకుండా రైతులకు ప్రమాదం జరిగితే రైతుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా సంతలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆయన తెలిపారు. కూర్చోవడానికి స్థలం లేకపోవడం, షెడ్లు లేకపోవడం, ఎండ--వర్షం నుండి రక్షణ లేకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని చెప్పారు. తాగునీరు, పారిశుద్ధ్యం, లైటింగ్ వంటి సదుపాయాలు కూడా లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందన్నారు. అలాగే గ్రామంలో కొంతమంది మేకలను ఊరిలోనే వదిలేయడం వల్ల అవి సంతలో తిరుగుతూ రైతులు అమ్మకానికి పెట్టిన కూరగాయలను తినడం, తొక్కడం వల్ల కూడా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాబట్టి తాయి బజార్లో రైతులపై గంప రుసుము వసూళ్లను వెంటనే పునర్విమర్శించి అవసరమైతే నిలిపివేయాలని, సంతను రోడ్డుపై కాకుండా సరైన ప్రదేశంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో, సంతలో మేకలు తిరగకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని హుస్సైని డిమాండ్ చేశారు. రైతుల భద్రత, హక్కులను కాపాడేందుకు” సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే రైతులతో కలిసి ఈ అంశంపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా పై విషయమై కుల్కచర్ల మండల ఎంపిడిఒ కి, ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అలాగే కార్యదర్శి కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.